




క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 05-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




**రాష్ట్ర ప్రభుత్వానికి స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి భారీ మొత్తంలో ఆదాయాన్ని సమకూర్చాల్సిన సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పూర్తిగా అవినీతిమయమయిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సిబ్బంది చేతులు తడిపితే ఎటువంటి భూములైన తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చుననే టాక్ వినిపిస్తోంది.**


మిగతా 2లో

(క్రైమ్ మిర్రర్ నిఘా ప్రతినిది)

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 131 జీవోకు తూట్లను పొడుస్తూ, సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ఎస్ )లో క్రమబద్ధీకరించని లెక్కకు మించిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఎఫ్ టి ఎల్, శిఖం భూములతో పాటు, యు ఎల్ సీ భూములను సైతం రిజిస్ట్రేషన్లు చేసినట్లుగా వాదనలు లేకపోలేదు. కోర్టు వివాదాలలో ఉన్న భూములను కూడా

## అభివృద్ధి నా లక్ష్యం : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** నాదర్గుల్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడంతో పాటు డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో, డివిజన్‌కు అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సమగ్రంగా పొందుపరిచిన వినతిపత్రాన్ని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాదర్గుల్ డివిజన్ పరిధిలో రోడ్ల నిర్మాణం మరియు విస్తరణ, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, తాగునీటి సౌకర్యాల మెరుగుదల, కాలనీ పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, వర్షపు నీటి పారుదల వ్యవస్థ, ప్రజలకు అవసరమైన ఇతర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై మంత్రితో చర్చించి, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ అభివృద్ధి ప్రతిపాదనలకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన నిధులు మంజూరు చేసి, పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరడం జరిగింది. నాదర్గుల్ డివిజన్ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ లేకుండా, ప్రతి కాలనీ సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా నిరంతరం కృషి చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను సాధించే వరకు నా ప్రయత్నం నిరంతరం కొనసాగుతుంది.



# సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ మే సబ్ కుచ్ హోతా హై

ఏకపక్షంగా కార్యాలయ సిబ్బంది చేతివాటం కారణంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు వాదనలు వినిపిస్తున్నాయి. సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చే పెద్ద, పెద్ద వాణిజ్యసముదాయాల భవన యజమానులు ప్రభుత్వానికి చెల్లించే స్టాంపు డ్యూటీ ని ఎగవేసేందుకు వాటిని రెసిడెన్షియల్ భవనాలుగా చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేయించడం ఎక్కడ ఆనవాయితీగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ల చట్టం 27 ప్రకారం స్టాంపు డ్యూటీ ఎగవేత పెద్ద నేరమైనప్పటికీ, అధికారుల అండదండలతో కమర్షియల్ భవన యజమానులు ఈ నేరానికి యధేచ్ఛగా పాల్పడుతున్నా రనే విమర్శలు వినిపిస్తున్నాయి. తప్పుడు వివరాలను నమోదు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నప్పటికీ, ఉన్నతాధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడంతో సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం లో ప్రతి రిజిస్ట్రేషన్ కు అధికారులకు ముడుపులు చెల్లించాల్సిందేనా?

డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి నుంచి ముక్కు పిండి ముడుపులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల్లో నిజమెంత??

131 జీవో కు తూట్లు పొడుస్తూ రిజిస్ట్రేషన్లు చేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్లను రద్దు చేయకపోవడం లో అంతర్యమేమిటి?

**సమగ్ర ఆధారాలతో రేపటి సంచికలో వార్తా కథనం...**

# ఒకే వ్యక్తికి రెండు పాత్రలా..?




“హత్నూర ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారంపై వచ్చిన ఆరోపణలు ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఫిర్యాదులోని అంశాలు నిజమా? కాదా? అనేది సమగ్ర విచారణ ద్వారానే తేలాలి. ఆరోపణలు నిరాధారమైతే సంబంధిత అధికారులే స్పష్టత ఇవ్వాలి. ఒకవేళ నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే. ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజల నమ్మకం నిలబెట్టాలంటే పారదర్శక విచారణ తప్పనిసరి.”


**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 04:** హత్నూర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సిహెచ్. నవీన్ కుమార్ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన నియామకం, రాజీనామా అనంతరం తిరిగి విధుల్లో చేరడం, ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూనే రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం, గ్రామ పంచాయతీల బిల్లుల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది.

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం దౌల్తాబాద్, మంగపూర్, పల్పానూర్, తుర్కలఖానపూర్, హత్నూర, సిరిపుర గ్రామ పంచాయతీల నుంచి మొత్తం రూ.13,80,455 నవీన్ కుమార్ ఖాతాకు బదిలీ అయినట్లు ఆరోపించారు. ఈ లావాదేవీలపై సమగ్ర విచారణ జరిగితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అలాగే రాజీనామా ఆమోదం పొందిన తర్వాత ఎలాంటి బహిరంగ నియామక ప్రక్రియ లేకుండానే తిరిగి అదే ఉద్యోగంలో కొనసాగుతున్నారని ఆరోపిస్తూ, ఇందులో సంబంధిత అధికారుల పాత్రపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

**“ఉద్యోగి.. కాంట్రాక్టర్.. రెండూ ఒకరేనా?”**

ప్రభుత్వ తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తూనే మరోవైపు కాంట్రాక్టర్ తరహాలో గ్రామ పంచాయతీలకు బ్లీచింగ్ పౌడర్, వీధి దీపాలు, సీసీ రోడ్లు, ట్రాక్టర్ డీజిల్, స్టేషనరీ, ఫాగింగ్ యంత్రాలు తదితర అవసరాలకు సరఫరాలు సమకూర్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకే వ్యక్తి రెండు పాత్రలు పోషించడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా? లేక ఆశీర్వాదమా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరోవైపు, నవీన్ కుమార్ అవసరమైన సమయంలో గ్రామ పంచాయతీలకు నిధులు సమకూర్చి అభివృద్ధి పనులు ఆగకుండా చూసేవారని కొందరు స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వాస్తవాలు ఏమిటన్నది అధికారిక విచారణ ద్వారానే తేలాల్సి ఉంది. ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూనే రాజకీయ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం, గత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన అంశాలపై కూడా సేవా నియమావళి ప్రకారం విచారణ జరపాలని ఫిర్యాదుదారు కోరారు. కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసిన కాలంలో బిల్లులు, వౌచర్లు, చెల్లింపుల నిర్వహణలో జరిగిన లావాదేవీలన్నింటినీ పరిశీలించి, జిల్లా స్థాయి స్వతంత్ర విచారణ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

హాట్ కామెంట్:“హత్నూర ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై అనుమానాల మేఘాలు కమ్ముకున్నాయి. ఆరోపణలు నిజమైతే ఇది కేవలం ఒక ఉద్యోగి వ్యవహారం కాదు... వ్యవస్థ పనితీరుపైనే ప్రశ్నలు లేవనెత్తే అంశం. ఉన్నతాధికారుల విచారణతోనే అసలు నిజాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఈ కథనంలో పేర్కొన్న ఆరోపణలు జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన ఫిర్యాదులోని వివరాల ఆధారంగా ప్రచురించబడుతున్నాయి. వీటిపై అధికారిక విచారణ అనంతరం వాస్తవాలు నిర్ధారణ కావాల్సి ఉంది.



2022-2023

Purpose :
Construction Of Cc Road From Riyaz Ali House To Gp Road With Mb Number 258#47ar#47pr#47gpmp2020 Page Number 49

Amount : ₹ 1,67,926

e-Payment Order Created (3 years 4 mons

Paid To :
CHELIMETI NAVEEN KUMAR

Payment Proposed by (Sachiv) DSC (3 years 4 mons 8 days ago)

Bank Account No. :
*******5299

IFSC Code :
*******4720

Voucher No./Date :
XVFC/2022-23/P/4
[ 18/Mar/2023 ]

Signed by (Sarpanch) DSC (3 years 4 mons 8 days ago)

Signed by Sachiv :
NA [3 years 4 mons 8 days ago]

Signed by Sarpanch :
NA [3 years 4 mons 8 days ago]

PFMS Process (3 years 4 mons 7 days ago)

Acknowledgement Received on :
3 years 4 mons 8 days ago



## శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష

### గాంధీనగర్ తండా లో తల్లిపాల వారోత్సవాలు

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గాంధీనగర్ తండా లో అంగన్వాడీ కేంద్రాలలో ‘తల్లిపాల వారోత్సవాలు’ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ నవజాత శిశు వులకు తల్లిపాలు అమృతం లాంటివని, బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే తొలిపాలు (ముర్రుపాలు) బిడ్డకు ఎంతో అవసరమని తెలిపారు. ఇవి బిడ్డలో రోగనిరోధక శక్తిని పెంచి, భవిష్యత్తులో వచ్చే అనేక వ్యాధుల నుండి కాపాడుతాయని పేర్కొన్నారు. తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా,తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని సూచించారు.కనీసం ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అపోహలకు స్వస్తి చెప్పి ప్రతి తల్లి బిడ్డకు పాలు పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ సభ్యురాలు మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్ అంగన్వాడి టీచర్ జి సోమమ్మ, ఆశా వర్కర్ సుమలత, గాంధీ నగర్ తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై అభిప్రాయాలు వెల్లడించిన శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్



**క్రైమ్ మిర్రర్ -- చేవెళ్ల:** చేవెళ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) వైస్ ప్రెసిడెంట్ చేకూర్తి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. మావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు, ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అర్హత లేని పేర్ల తొలగింపు తదితర అంశాలపై అధికారులు వివరణ ఇచ్చారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఈ సందర్భంగా సాత ప్రవీణ్ కుమార్, చేకూర్తి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని కోరారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత అవగాహన కల్పిస్తూ, అన్ని దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమీక్ష సమావేశంలో పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.



# శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష : సర్పంచ్ రమాదేవి

**మునుగోడులో తల్లిపాల వారోత్సవాలు**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు గ్రామ పంచాయతీ లోని 1, 2, 3 అంగన్వాడీ కేంద్రాలలో 'తల్లిపాల వారోత్సవాలు' ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాల్గొని మాట్లాడారు.నవజాత శిశువులకు తల్లిపాలు అమృతం లాంటివని, బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే తొలిపాలు (ముర్రుపాలు) బిడ్డకు ఎంతో అవసరమని తెలిపారు. ఇవి బిడ్డలో రోగనిరోధక శక్తిని పెంచి, భవిష్యత్తులో వచ్చే అనేక వ్యాధుల నుండి కాపాడుతాయని పేర్కొన్నారు. తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా,తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని సూచించారు.కనీసం ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అపోహలకు స్వస్తి చెప్పి ప్రతి తల్లి బిడ్డకు పాలు పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ, వార్డు సభ్యులు పందుల నీత,ప్రియాంక,అబ్బనగోని బాలకృష్ణ,దొమ్మాటి రాజు,సద్దల కళ్యాణి,అంగన్వాడీ టీచర్లు గాలి దనమ్మ,పద్మ, తిరందాసు లక్ష్మీ, గ్రామ పంచాయతీ సిబ్బంది,తల్లులు, గర్భిణులు,బాలింతలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## రేపటి నుండి ఉచిత యోగ శిక్షణా తరగతులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల లో ఆగస్టు 6వ తేదీ నుండి సంకల్ప క్రియ యోగ ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించబడునని సంకల్ప క్రియా సాధకులు బూరుగు కృష్ణయ్య, కంచర్ల ఈశ్వరయ్య,కాచం రమేష్ తెలిపారు. చిట్యాల లోని ధ్యాన మందిరం లో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. యోగాసనాలతో అనారోగ్యా సమస్యలు తొలగి మార్పులతో ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. స్థానిక భువనగిరి రోడ్ లోని లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ 6 వ తేది సాయంకాలం 6గంటలకు పరిచయ కార్యక్రమం తో శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు, మరుసటి రోజు నుండి ఉదయం 5 గంటల నుండి 7 వరకు, సాయంకాలం 6 గంటల నుండి 8 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ జరునని తెలిపారు. శిక్షణ కు ప్రతి ఒక్కరు హాజరై ఆరోగ్యావంతులుగా కావడం, ఆరోగ్యం ను మెరుగుపరచుకోవాలన్నారు. కార్యక్రమం లో రేగొండ వేణుమాధవ్, మాస శ్రీనివాస్, గాదె ఎల్లేష్, నీలా సత్యనారాయణ, పోలా సరోజ సాధకులు పాల్గొన్నారు.



# నకిలీ ఎరువుల వ్యాపారంపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు

**872 నకిలీ డీఏపీ ఎరువుల బ్యాగులు స్వాధీనం**

**3 ఎఫ్ఐఆర్‌లు నమోదు, 7 మంది అరెస్టు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందుబాటులో ఉండేలా చూడడమే జిల్లా యంత్రాంగం అత్యున్నత ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. రైతులను మోసం చేస్తూ నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేస్తూ, మంగళవారం ఉదయం పత్రికా ప్రకటన విడుదల చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇటీవలే నకిలీ డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) ఎరువులు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా పరిపాలన, వ్యవసాయ శాఖ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. బిజినపల్లి, తిమ్మాజిపేట, తాడూరు, కల్వకుర్తి మండలాల్లో నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో ప్రముఖ ఎరువుల కంపెనీల పేర్లతో నకిలీ లేబుళ్లు అతికించిన మొత్తం 872 డీఏపీ ఎరువుల బ్యాగులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ కేసులకు సంబంధించి బిజినపల్లి పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ. 187/2026), తాడూరు పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ. 96/2026), కల్వకుర్తి పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ. 263/2026)లలో భారతీయ న్యాయ సంహిత (దీచీ), ట్రేడ్ మార్క్స్ చట్టం, ఎరువుల (నియంత్రణ)ఉత్తర్వులు--1985 లోని సంబంధిత నిబంధనల కింద మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నకిలీ ఎరువుల అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వ్యవహారంలో మొత్తం తొమ్మిది మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని, వారిలో ఏడుగురిని అరెస్టు చేయగా, పరారీలో ఉన్న మరో ఇద్దరిని పట్టుకునేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎరువుల నమూనాలను రాష్ట్ర ఎఫ్‌సీఓ నాణ్యత నియంత్రణ ప్రయోగశాలకు పంపగా, రసాయన విశ్లేషణలో నత్రజని, భాస్వరం వంటి కీలక పోషక ప్రమాణాల్లో తీవ్ర లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దీంతో వాటిని అధికారికంగా నాన్-స్టాండర్డ్ / నకిలీ ఎరువులుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వెల్లడించారు. నిందితులపై నిత్యావసర వస్తువుల చట్టం--1955లోని సెక్షన్ 3, 7తో పాటు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా, నిత్యావసర వస్తువుల చట్టంలోని సెక్షన్ 6ఎ ప్రకారం స్వాధీనం చేసుకున్న ఆస్తులను జప్తు చేసే రెవెన్యూ ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ నాగర్ కర్నూలు జిల్లాలోని రైతులకు పలు సూచనలు చేశారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను తప్పనిసరిగా లైసెన్స్ పొందిన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పాక్స్), రైతు సేవా కేంద్రాలు వంటి అధికారిక విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా అధికారిక బిల్లు లేదా రసీదు తీసుకోవాలని, బిల్లు లేని వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దని, గుర్తింపు లేని వ్యక్తులు, రిజిస్టర్ కాని వ్యాపారులు లేదా అనధికార రవాణా వాహనాల ద్వారా ఎరువులు విక్రయించినట్లయితే వాటిని కొనుగోలు చేయరాదని రైతులకు హెచ్చరించారు. నకిలీ ఎరువుల విక్రయాలు, అనుమానాస్పద నిల్వలు లేదా అనధికార విక్రేతల గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో నకిలీ ఎరువుల అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా నిరంతరం కొనసాగుతుందని, రైతులను మోసం చేసే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.


# మాతా శిశు కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**మంచిర్యాల, ఆగస్టు 4 (క్రైమ్ మిర్రర్ )** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్నరేందర్ రాథోడ్ తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సంయుక్త ఆధ్వర్యంలో ఎంసీహెచ్‌లో బాలింతలు, గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.తల్లిపాలే తొలి టీకా.. పోషణకు మూలం తల్లిపాలే శిశువుకు తొలి టీకా, తొలి ఆహారమని వైద్యులు స్పష్టం చేశారు. పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల తర్వాత తగిన అనుబంధ ఆహారంతో పాటు పాలు ఇవ్వాలని, శిశువులకు ఎట్టి పరిస్థితుల్లోనూ బాటిల్ పాలు,పొడర్లు అలవాటు చేయకూడదని సూచించారు.తల్లిపాలు పట్టించడం వల్ల శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరిగి జలుబు, దగ్గు, జ్వరం, డయేరియా వంటి అనారోగ్యాల నుండి రక్షణ లభిస్తుందని, శారీరక, మానసిక వికాసానికి ఇవే పునాది అని పేర్కొన్నారు. అంతేకాకుండా, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులలో ప్రసవానంతర రక్తహీనత తగ్గి, రొమ్ము, అండాశయ క్యాన్సర్ల ముప్పును నివారించవచ్చని వివరించారు.నవజాత శిశు కేంద్రం పరిశీలన పండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు హెల్ప్ డెస్క్ సేవలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలింతలు, గర్భిణులకు అరటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ సుప్రణ, డాక్టర్ సతీష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి టి. శ్రీనివాస్, ఎ. వెంకటేశ్వరరావు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి మధుసూదన్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సీహెచ్ఓలు పుట్ట సత్యనారాయణ, నామ్‌దేవ్, అల్లాడి శ్రీనివాస్, సీడీపీఓలు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజయమే లక్ష్యంగా పట్టుదలతో శిక్షణ పొందాలి : ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

- పోలీసు ఉద్యోగ లక్ష్యంతో ఉన్న యువతకు శుభవార్త
- భూపాలపల్లి జిల్లా పోలీసుల ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్
- మహిళా అభ్యర్థులు కూడా అవకాశాన్ని వినియోగించుకోవాలి: ఎస్పీ



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖ, ఎస్‌పీఎఫ్, జైళ్ల శాఖ తదితర విభాగాల్లో సుమారు 7,112 ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, భూపాలపల్లి జిల్లా నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాల సాధనలో తోడ్పాటునందించేందుకు జిల్లా పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత రెసిడెన్షియల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ వెల్లడించారు. జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల యువతకు నాణ్యమైన శిక్షణ అందించి, పోలీసు నియామకాలకు సమర్థులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అర్హత కలిగిన ఫిజికల్ ట్రైనర్ల ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. అలాగే ఉచిత వసతి, తరగతి బోధనతో పాటు శారీరక శిక్షణ కూడా కల్పించనున్నట్లు వివరించారు. పోలీసు ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 4 నుంచి ఆగస్టు 15, 2026 వరకు తమ సమీప పోలీస్ స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ప్రత్యేకంగా కోరారు. కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా కేంద్రం, ఇతర పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా మీడియా ద్వారా వెల్లడిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, "పోలీసు ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి యువకుడు, యువతి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో శ్రమించి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి" అని ఆకాంక్షించారు.

# ఆగస్టు10న జైల్ భరో ను జయప్రదం చేయండి: సిఐటీయు




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** ల కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడం కోసం ఆగస్టు 10న జరుగుతున్న జైల్ భరో ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల మండల సదస్సు సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం, రైతాంగం, ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో రైతాంగం కార్మికులు ప్రజలు జైలు భరోలో వేలాదిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రైతు సంఘాల జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్, యాసరాని శ్రీనివాస్, మిరియాల భరత్, వడ్లమూడి హనుమయ్య, కొంక రాజయ్య, వేముల లింగస్వామి, రాములు,పావని, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌లో నూతన కార్యాలయం ప్రారంభించి ,యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, ఆగస్టు 4:మన్సూరాబాద్ డివిజన్‌కు చెందిన యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విజయశ్రీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ,జక్కిడి రఘువీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మరింత చేరువగా ఉండి

**సేవలు అందించాలని ఆకాంక్షించారు.**

ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రఘువీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.






# ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమానికి కేటీఆర్ ను ఆహ్వానించిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజ్గిరి లో ఈ నెల 10 వ తేదీన జరగబోయే మహంకాళి బోనాల జాతర, ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ బోనాల తర్వాత మల్కాజ్గిరి సర్కిల్లో బోనాల జాతర ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని తెలిపారు.బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా మల్కాజ్గిరి కి చెందిన నల్లవెల్లి కార్తీక్ కె టి ఆర్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అరుణ్ తేజ,నవీన్,కార్తీక్ పాల్గొన్నారు.

# మునుగోడు నుండి ఆగస్టు 6 న జీపు జాత :ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.మునుగోడు మండలం సిపిఐ కార్యాలయంలో ఈదులకంటి కైలాస్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశములో ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి,శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టిన నాటినుండి నేటి వరకు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తుందని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు బిజెపి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా,దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం ధరలు పెరుగుదల,విద్యార్థులు పేపర్ లీక్ పై ప్రజాస్వామ్యంగా ప్రజాబద్ధంగా వారికున్న హక్కు ప్రకారం నిరసన తెలిపితే ఢిల్లీలో కేంద్ర నిరంకుశ ప్రభుత్వం విద్యార్థులపై లాఠీ ఛార్జీ చేయడం వారిపై కేసులు పెట్టడం సరైన విధానం కాదని వారన్నారు. జాతీయ పార్టీ పిలుపులో భాగంగా కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ ఆగస్టు 6.వ తేదీ నుండి. 14 వరకు జీపు జాత కార్యక్రమం మునుగోడు నుండి ప్రారంభమవుతుందని,జయప్రదం చేయాలి అని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలుగూరి.నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి వెంకటేశ్వర్లు,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,మాధగోని సత్యమ్మ, ఉప్పునుతల రమేష్, లాలు,చల్మెడ సర్పంచ్ బండమీది యాదయ్య ,గోస్కొండ లింగయ్య,ఉదయ్ కుమార్ ఆనగంటి నరసింహ,భీమనపల్లి రమేష్. తదితరులు పాల్గొన్నారు



# యూరియా బుకింగ్ ఆప్ ను రద్దు చేయాలి

## సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్




**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** రైతులకు కోతలు లేకుండా యూరియా, డిఏపిని ప్రభుత్వం అందించాలి యూరియా బుకింగ్ కోసం రైతుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న మీసేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి... యూరియా బుకింగ్ యాప్ ను రద్దుచేసి రైతులకు కోతలు లేకుండా యూరియా, డిఏపిని ప్రభుత్వం అందించాలి సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ మండల పార్టీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో నారాయణపురం రైతు వేదిక వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వ్యవసాయ అధికారి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన యూరియా బుకింగ్ యాప్ వలన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చదువురాని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు గ్రామీణ ప్రాంతాలలో సరైన నెట్వర్క్ రాక యాప్ ను ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానం లేక నిత్యం ఆఫీసుల చుట్టూ,మీసేవ సెంటర్ ల చుట్టూ తిరుగుతున్నారని ఈ రైతుల అవసరాలను ఆసరాగా చేసుకున్న మీసేవ నిర్వాహకులు ప్రభుత్వం నియమించిన రుసుము కన్నా అధికంగా వసూలు చేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారని తక్షణమే సంబంధిత అధికారులు మీసేవ, ఇంటర్నెట్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి నీ డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం నియమించిన ఏఈవోలు వారికి ఏ క్లస్టర్ అయితే కేటాయించారో అక్కడే రైతు వేదికల వద్ద ఉండి రైతులకు యూరియా బుకింగ్ కోసం ఎరువుల వినియోగం పైన స్థానికంగా ఉండి వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు . మండలంలో ఉన్న క్లస్టర్ స్థాయిలో బుకింగ్ కోసము ఫెర్టిలైజర్ షాపులను ఎంపిక చేసి ఆ క్లస్టర్ పరిధిలో ఉన్నటువంటి ఆవాస గ్రామాలకు మాత్రమే బుక్ చేసుకునే విధంగా యాప్ టు అనుసంధానం చేయాలని ఆయన వ్యవసాయ అధికారికి సూచించారు. ఈ సంవత్సరం ఇప్పటికే సాధారణ వర్షపాతం కంటే తక్కువగా ఉన్నది కనుక ఈ మండలంలో ఉన్నటువంటి వర్షపాతం నివేదికలు, పంటలు వేసిన వివరాలను తీసుకొని కరువు మండలంగా ప్రకటించడానికి నివేదికలు పంపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య , కలకొండ సంజీవ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు తోకల రామిరెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, మహమ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య సురివి నరసింహ వీరమల్ల యాదయ్య పందుల యాదగిరి భీమనపల్లి పబ్బు మారయ్య పల్లె రాములు సభావాట్ బుగ్గ రైతులు పాల్గొన్నారు.



## జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ , ఆగస్టు 4:** కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్ నాయకత్వంలో సమితి సభ్యులు మంగళవారం జక్కిడి రఘువీర్ రెడ్డి ని ఆయన జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమితి సభ్యులు మాట్లాడుతూ, జక్కిడి రఘువీర్ రెడ్డి దీర్ఘాయుష్షుతో, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ మరెన్నో విజయాలు సాధించాలని కృష్ణ గోపాల్ సేవా సమితి తరఫున ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్‌తో పాటు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వార్షికోత్సవ కార్యక్రమం




**చిట్యాల, :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది మాట్లాడుతూ తల్లి పాలు అమృతంతో సమానం అని చెప్పడం జరిగింది... బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు పట్టించాలి అని ఈ ముర్రు పాలు పట్టించడం ద్వారా బిడ్డకి వ్యాధినిరోధక శక్తి అందుతుందని చెప్పడం జరిగింది... అలాగే బిడ్డకి 6 నెలలు నిండే వరకు కేవలం తల్లి పాలు మాత్రమే అందించాలి అని 6 నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం అందించాలని చెప్పడం జరిగింది.... బిడ్డకి 2 సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు అదనపు ఆహారంతో పాటు తల్లి పాలు కూడా అందించాలని చెప్పడం జరిగింది.... తల్లి పాలు పట్టించడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు అని చెప్పడం జరిగింది.... ఈ కార్యక్రమంలో అండాలు, పద్మ ,రేణుక ,సునీత, ధనలక్ష్మి, లక్ష్మమ్మ ,రేణుక ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ విజయవంతం చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపాలిటీలో గాంధీ పార్క్ లో ఆగస్టు 7న బెంగళూరులో జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బండి గారి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్‌ను చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా, ఉపాధి రంగాల్లో బీసీలకు తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ చారిత్రాత్మక సమావేశమని పేర్కొన్నారు. బీసీల ఐక్యత ద్వారానే హక్కుల సాధన సాధ్యమవుతుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ ఈ మహాసభకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 7న బెంగళూరులో జరిగే ఈ మహాసభకు తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి బీసీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, యువజన నాయకులు, విద్యార్థులు, మహిళలు, మేధావులు, సామాజిక కార్యకర్తలు, బీసీ బంధువులు భారీ సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ ఆలే చిరంజీవి , బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సిలువేరు శ్రీనివాస్ , బీసీ యువజన సంఘం నాయకులు ఉప్మాగుల నాగరాజు , క్లాత్ షోరూం అధ్యక్షులు కర్నాటి శ్యాంసుందర్, ప్రవీణ్, నవీన్, ప్రదీప్, ఆకాష్, అరవింద్, సుధీర్, సుదర్శన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "బీసీల ఐక్యతే మన బలం... హక్కుల సాధనే మన లక్ష్యం... ఆగస్టు 7న బెంగళూరుకు భారీగా తరలివెళ్దాం!"



# మండల వికలాంగుల సమైక్య కేంద్రాన్ని సందర్శించిన : సురపల్లి వెంకటేశం



**సంస్థాన్ నారాయణపురం,ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మండల వికలాంగుల సమైక్య కేంద్రాన్ని గ్రామపంచాయతీ 4వ వార్డ్ సభ్యులు సురపల్లి వెంకటేశం సందర్శించారు. ఈ సందర్భంగా వికలాంగుల సమాఖ్య సభ్యులతో సమావేశమై వారి సమస్యలు, సంక్షేమం గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహకారం అందేలా సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వికలాంగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. వికలాంగులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగుల సమాఖ్య సభ్యులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.

# వర్షాభావ పరిస్థితుల్లో పంటల వైవిధ్యీకరణను అవలంబించాలి - ఏడీఏ నిర్మల



**ఆత్మకూరు(ఎం),ఆగష్టు 04/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఆలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు నిర్మల పలు పంటల క్షేత్రాలను మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా దగ్గరగా విత్తుకునే విధానంలో సాగు చేసిన పత్తి, కంది, వేరుశెనగ అంతర పంటలు, కంది, పెసర వంటి పంటల వైవిధ్యీకరణ చేపట్టిన క్షేత్రాలను పరిశీలించి,రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ నిర్మల మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణను అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. దగ్గరగా విత్తుకునే విధానంలో పత్తి సాగు చేయడం వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య పెరిగి, అధిక దిగుబడులు సాధించడంతో పాటు నీరు, ఎరువుల వినియోగంలో సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. అలాగే కంది--వేరుశెనగ అంతర పంటల సాగు రైతులకు అదనపు ఆదాయాన్ని అందించడంతో పాటు భూసారాన్ని మెరుగుపరుస్తుందని, పప్పుధాన్య పంటల సాగు వల్ల నేలలో నత్రజని స్థిరీకరణ జరిగి తదుపరి పంటలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ సాగు యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ పాల్గొని రైతులకు పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. సంబంధిత రైతులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన పశువుల పాక (క్యాటిల్ షెడ్) కోసం మంజూరైన సుమారు రూ.65 వేల చెక్కును మహిళా రైతు దోనూరు నిర్మలకు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ అందజేశారు.ఖీ ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరినప్పుడే ప్రజాస్వామ్యం పరిపూర్ణమవుతుంది. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. వాటిలో భాగంగా రైతులకు పశువుల పాకల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం ఎంతో అభినందనీయమైన విషయం. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కొర్ర నరేష్ పాలకవర్గ సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్, సుర్వి వినోద్ గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, గోధుమగడ్డ భవాని లింగారెడ్డి, గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం అధ్యక్షులు జనిగల యాదయ్య యాదవ్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ శాఖలన్నిటికీ బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలి



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రజల వరకు ప్రజల అవసరాల కొరకు వివిధ శాఖలుగా రూపొందించి ప్రజల అవసరాలు తీర్చే విధానాన్ని రాజ్యాంగం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సంబంధించి శాఖలకు బయో మెట్రిక్ విధానాన్ని తీసుకురావాలి తద్వారా ప్రజలకు ప్రభుత్వం సిబ్బందికి మధ్య అనుసంధానం పెరుగుతుంది అని గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షులు నెల్లికంటి రాఘవేందర్ యాదవ్ అన్నారు. ఎవరు ఎక్కడ పని చేస్తున్రు ఎంత సమయం పని చేస్తున్రు అనే విషయం అనేది బయోమెట్రిక్ ద్వారా తెలుస్తుందనీ, ప్రతి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వెబ్సైట్ లో ఫోన్ నెంబర్ తో పాటు బయోమెట్రిక్ వివరాలు కూడా పొందుపరచాలన్నారు.సామాన్య ప్రజలకు కూడా ఏ అధికారి ఎక్కడ పని చేస్తున్నారు అనే వివరాలు తెలియాల్సిన అవసరం ఉంది, కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బయోమెట్రిక్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు.



## భారీ వర్షాలతో ముంపు.. బాధితులకు అండగా మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్,ఆగస్ట్ 04:** సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల ప్రభావంతో కొత్తపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీగా వర్షపు నీరు చేరడంతో పలు ఇళ్లలోకి నీరు ప్రవేశించగా, డ్రైనేజీ కాల్వలు మూసుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాకపోకలు కూడా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్న ఆయన, స్వయంగా డ్రైనేజీ అడ్డంకులను తొలగించడంతో పాటు ప్రజలు సులభంగా సంచరించేలా పరిసరాలను శుభ్రం చేయించారు. అనంతరం సంబంధిత అధికారులకు సమాచారం అందించి హైడ్రా సిబ్బందిని సంఘటనా స్థలానికి రప్పించి పారిశుద్ధ్య పనులు చేపట్టించారు. ప్రభావిత ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మధు, నవీన్, శ్రీశైలం, యాదయ్య, బీజేపీ నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, వెంకట్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పేద విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, ఆగస్టు 4:** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పేద విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద పిల్లల పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు రుచికరమైన ఉదయపు అల్పాహారం అందించారు. విద్యార్థులు ఆనందంగా అల్పాహారం స్వీకరించి, జక్కిడి రఘువీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్, సమితి సభ్యులు పాల్గొని, జక్కిడి రఘువీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, వర్ధంతులు తదితర ప్రత్యేక సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలనుకునే వారు కృష్ణ గోపాల్ సేవా సమితిని సంప్రదించాలని కోరారు.





## నాగం శ్రీరామ్ రెడ్డి మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు04/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు నాగం నరేష్, సందీప్ రెడ్డిల తండ్రి నాగం శ్రీరామ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి, గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేష్, ఉపాధ్యక్షులు ఉగ్గె నరేష్, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న, కిసాన్ సెల్ అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, నాగం లక్ష్మారెడ్డి, పంజాల నర్సయ్య, జన్నాయికోడె యుగంధర్, వార్డు సభ్యులు బూడిద శేఖర్, రాగటి మత్స్యగిరి, రంగ సంధ్యారాణి శ్రీనివాస్, తవిటి శైలజ రాజు, మాజీ వార్డు సభ్యులు కోరే మల్లేష్, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, బూత్ ఏజెంట్లు ఎండీ మజీద్, తవిటి రాజు, నాయకులు బొంత అంజయ్య, దిగోజు రమేష్ చారి,యాస వెంకటేశ్వర్ రెడ్డి,ఎలిమినేటి మహేష్, కందడి మధు, బత్తిని చందు, దిగోజు భరత్, ఎలిమినేటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువు జీవితానికి తొలి రక్షణ కవచం

**సంస్థాన్ నారాయణపురం,ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 4వ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు తాగించాలని అవి బిడ్డకు నిరోధక శక్తిని పెంచుతుందని సూచించారు. బిడ్డకు ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలు మాత్రమే పాటించాలని తెలిపారు బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యం బాగుంటుందని వివరించారు బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లి గర్భాశం ముక్కు ద్వారం క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని సూచించారు అందుకే ప్రతి తల్లిని తల్లిపాల ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ డి. మంజుల, జీపీవో వెంకన్న, ఆయా సిహెచ్. మునేశ్వరి, గర్భిణీలు బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.



# యువత భవిష్యత్తును తాకట్టు పెట్టిన మోడీ విధానాలు

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు04/క్రైమ్ మిర్రర్:** దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, విద్య, వైద్య రంగాల నిర్లక్ష్యం, ప్రజాస్వామ్య హక్కులపై పెరుగుతున్న ఆంక్షలు యువత భవిష్యత్తును తీవ్ర అనిశ్చితిలోకి నెట్టాయని, దేశాన్ని తిరోగమన దిశగా నెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరకంగా దేశ యువత, విద్యార్థులు సంఘటితంగా ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఎఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నిర్మాణ మహాసభ ఆత్మకూరు (ఎం)మండలం ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఎఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన జరిగింది. మహాసభల సూచికంగా యువజన సంఘం జెండాను ధర్మేంద్ర ఎగురవేసి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలను తగ్గించడం,కాంట్రాక్టీకరణ--ఔట్‌సోర్సింగ్‌ను ప్రోత్సహించడం, విద్యను సామాన్యులకు దూరం చేయడం ద్వారా దేశాన్ని సామాజిక, ఆర్థికంగా తిరోగమన దిశగా నడిపిస్తోందని విమర్శించారు. తెలంగాణలోనూ ఖాళీ పోస్టుల భర్తీలో జాప్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాల కొరత తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. దేశాన్ని నిర్మించాల్సిన యువశక్తిని నిరుద్యోగం, వలసలు,అస్థిర ఉద్యోగాలు వెంటాడుతున్నాయని, విద్యార్థులు,యువజనులు అనేక సమస్యలతో పోరాడుతున్నప్పటికీ పాలకులు మూల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే కాకుండా,సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకునే సైద్ధాంతిక అవగాహన కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. “శాంతి,అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం” అనే ఏఐవైఎఫ్ సిద్ధాంతాన్ని యువతలో విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై



చైతన్యం పెంపొందిస్తూ ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. అలాగే సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని,యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నిర్మాణ మహాసభలో ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండీ. నయీమ్, సుద్దాల సాయి, మొగుళ్ళ శేఖర్ రెడ్డి, బెల్లి శ్రీకాంత్, బద్దుల శ్రీనివాస్,సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కళ్లెం కృష్ణ, సీపీఐ ఆత్మకూరు(ఎం)మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కా దయాకర్ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా గౌరవధ్యక్షురాలు గుర్రం రాజమణి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నర్సింహాలతో పాటు వివిధ మండలాల నుండి 70మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 01(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఆరూరు గ్రామానికి చెందిన. మర్రినరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవా సమితి పరామర్శించడం జరిగింది వారి కుటుంబానికి కీర్తిశేషులు.తుమ్మల నరసయ్యసేవా సమితి. మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్.ఆధ్వర్యంలో 5,000/ వేల రూపాయలు ఆర్థిక సాయం మరియు ఆరూరు యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్. వారి కుటుంబానికి10,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి. వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి. వార్డు మెంబర్ ఆవుల బిక్షపతి.మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆవుల అంజయ్య. మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ. రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్ కుమార్. ఆవుల స్వామి. బత్తిని వెంకటేశం.సుంకి ఆనంద్. పాండాల యాదయ్య.వల్లపు నరసింహ. సంఘీ శంకరయ్య. తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

మండల పరిధిలో ఆరూరు గ్రామానికి చెందిన. మర్రినరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవా సమితి పరామర్శించడం జరిగింది వారి కుటుంబానికి కీర్తిశేషులు.తుమ్మల నరసయ్యసేవా సమితి. మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్.ఆధ్వర్యంలో 5,000/ వేల రూపాయలు ఆర్థిక సాయం మరియు ఆరూరు యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్. వారి కుటుంబానికి10,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి. వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి. వార్డు మెంబర్ ఆవుల బిక్షపతి.మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆవుల అంజయ్య. మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ. రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్ కుమార్. ఆవుల స్వామి. బత్తిని వెంకటేశం.సుంకి ఆనంద్. పాండాల యాదయ్య.వల్లపు నరసింహ. సంఘీ శంకరయ్య. తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్‌కర్నూలు జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, గంజాయి వంటి మత్తు పంటల అక్రమ సాగు నియంత్రణ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవసరమైన చర్యలను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్‌కర్నూలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, తో కలసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధ్యక్షతన జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ (చీజూ=ఙ) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు, వినియోగంపై సంబంధిత శాఖలు నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. గంజాయి, వంటి మత్తు పంటల అక్రమ సాగు ఎక్కడైనా గుర్తించిన వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని, అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో సమాచార మార్పిడి, సమన్వయం మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసు, విద్య, వైద్య, ఎక్సైజ్ తదితర శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, సంబంధిత శాఖలు సమిష్టి బాధ్యతతో చర్యలు చేపట్టాలని, యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యపరమైన దుష్పరిణామాలు, కుటుంబాలపై వాటి ప్రభావం, ఎన్‌డీపీఎస్ (చీణూూ) చట్టం నిబంధనలు, చట్ట ప్రకారం విధించే కఠిన శిక్షలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మత్తు పంటల సాగు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు డ్రగ్స్ గుర్తింపునకు అవసరమైన పరికరాల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలోని డీ-అడిక్షన్ (వ్యసన విముక్తి) మరియు పునరావాస కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ వ్యసన బాధితులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, సున్నితమైన ప్రదేశాలలో సమర్థవంతమైన నిఘాతో డ్రగ్స్ నిర్మూలనకు చ్యరలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో, కాలేజీల పై ప్రత్యేక నిఘాతో పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు సమిష్టిగా పనిచేయాలని, అక్రమ రవాణాపై నిరంతర నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని, మాదకద్రవ్యాల నిర్మూలన ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధించగలమని, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ....., జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని సంబంధిత శాఖలతో సమన్వయం పెంచుకుంటూ పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని, డ్రగ్స్ మాఫియాపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించిన శంకర్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి

**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి :** ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న శ్వేతా పాండురంగారెడ్డి, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో జీవించాలని ఎల్లమ్మ తల్లిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండి, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. శంకర్‌పల్లి మున్సిపల్ ప్రజలకు ఆమె బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామాలు, పట్టణాలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.





# మన్సూరాబాద్ చిన్న చెరువులోకి భారీగా వర్షపు నీరు.. 20కిపైగా కాలనీలకు శుభసూచికం

**మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి**

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, ఆగస్టు 4:** మన్సూరాబాద్‌లో సోమవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా చిన్న చెరువులోకి భారీగా వర్షపు నీరు చేరడం సంతోషకరమైన పరిణామమని మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్ సందర్భంగా చిన్న చెరువును పరిశీలించిన ఆయన, చెరువులోకి సమృద్ధిగా నీరు చేరడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా వినాయక్ నగర్, మధురా నగర్, భవాని నగర్, సెంట్రల్ బ్యాంక్ కాలనీ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీటిని చిన్న చెరువులోకి మళ్లించే పనులు చేపట్టిన నేపథ్యంలో, నిన్న కురిసిన వర్షానికి భారీగా నీరు చేరడం ఆ పనుల ఫలితమని అన్నారు. చిన్న చెరువులోకి నీరు చేరడం వల్ల రాక్‌టౌన్ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ, విశాలాంధ్ర కాలనీ, ఓల్డ్ మన్సూరాబాద్, సాయి నగర్ కాలనీతో పాటు సుమారు 20కిపైగా కాలనీల్లో భూగర్భ జలాల మట్టం పెరిగి, భవిష్యత్తులో నీటి సమస్య తగ్గే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే, మన్సూరాబాద్ అయ్యప్ప దేవాలయం, మజీద్ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీటిని కూడా నాళాల ద్వారా చిన్న చెరువులోకి మళ్లించే పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. అలా చేస్తే చిన్న చెరువు మరింత వేగంగా నిండి, పరిసర ప్రాంతాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# గ్రామ పంచాయతీ కళ్యాణ మండపంలో ఎల్ నినో ప్రభావం వలన ప్రత్యామ్నాయ పంటలపైన అవగాహన కలిపించిన వ్యవసాయ శాఖ అధికారులు

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు04/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కళ్యాణ మండపంలో రైతులకు ఎల్ నినో ప్రభావం వలన ప్రత్యామ్నాయ పంటల పైన మరియు మెట్ట ఆరు తడి పంటలు కంది పెసర ఆముదం జొన్నలు సజ్జలు కూరగాయలు ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాల్సిందిగా రైతులకు అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ హరిబాబు ,విబికె నరసింహ మహిళా సంఘాలలోని మహిళా రైతులు,ఆత్మకూరు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.





## మానవత్వం చాటుకున్న మబ్బు మహేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 04(క్రైమ్ మిర్రర్):** గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన దేశపాక అశోక్ ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందగా, అతని కుటుంబానికి మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ చేయూతనందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ.5,016 నగదు ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని మంగళవారం అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా మబ్బు మహేష్ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అవసరమైన వారికి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంబాల గ్రామ సర్పంచ్ జక్కుల రాణమ్మ--యాదయ్య, మల్లెపాక పరశురాములు, ప్రశాంత్, వార్డు సభ్యులు నర్మల భాగ్య, పులిగల మహేష్, అంబాల యాదయ్య, చింత శ్రీహరి, చింత సోమయ్య, అంబాల రవి, అంబాల ముత్తయ్య, పల్లెర్ల మల్లేష్, రాంపాక సాయిలు, రాంపాక మల్లేష్, చింత బిక్షం, చింత రమేష్, పులిగిల్ల సుస్మిత, లోడే భార్గవి, రాజు నరేష్, మహేందర్, సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు





**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జైపాల్ రెడ్డి కి షాలువా కప్పి,సన్మానం చేసి ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్,చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్,నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,మల్లారెడ్డి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్రి మల్లేశం,గిరి,శేఖర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.

# సిలిండర్ ఇంటికొస్తే.. 'సిండికేట్ భారం'

- డెలివరీ చార్జీల పేరుతో అదనపు వసూళ్లు?
- రూ.1,013 సిలిండర్‌కు రూ.1,080 నుండి రూ.1120 ఎలా అవుతోంది?
- డెలివరీ సిబ్బందికి ఎవరి అండ ఉంది?
- అదనపు వసూళ్లపై ఉన్నతాధికారులు విచారణ ఎప్పుడు?
- అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు : డీఎం వాణి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని జీసీసీ పరిధిలో ఇంటి అవసరాల కోసం సరఫరా చేసే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. డెలివరీ చార్జీల పేరుతో వినియోగదారుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మించి ప్రతి సిలిండర్‌పై అదనపు మొత్తం వసూలు చేస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. వినియోగదారుల వివరాల ప్రకారం, ఒక గ్యాస్ సిలిండర్ ధర రూ.1,013గా ఉండగా, డెలివరీ పేరుతో మొత్తం రూ.1,080 నుండి రూ. 1120 వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ అదనపు మొత్తం ఏ నిబంధన ప్రకారం వసూలు చేస్తున్నారో స్పష్టత లేదని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా, స్థానికంగా మరో ప్రశ్న కూడా వినిపిస్తోంది. డెలివరీ బాయ్స్‌కు సంబంధిత జేసీసీ అధికారులు లేదా ఏజెన్సీ నుంచి తగిన పారితోషికం లేదా డెలివరీ భత్యం అందకపోవడం వల్లే వారు వినియోగదారుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారా? అనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై ఎలాంటి అధికారిక ధృవీకరణ లేదు. నిబంధనల ప్రకారం, చమురు సంస్థలు నిర్ణయించిన ధరలకు మించి అదనపు డెలివరీ చార్జీలు వసూలు చేయకూడదని వినియోగదారులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ కొంతమంది డెలివరీ సిబ్బంది ఈ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిస్థితిపై జీసీసీ




అధికారులు పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. వినియోగదారులు పలుమార్లు ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించలేదని చెబుతున్నారు. దీంతో జీసీసీ అధికారుల మౌనం వెనుక అసలు కారణమేంటనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు అందలేదా? అందినా చర్యలు ఎందుకు లేవు? లేక ఈ వ్యవహారంపై అధికారులు విచారణ చేపడుతున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### గ్యాస్ వసూళ్లపై డీఎం హెచ్చరిక..!!

గృహ వినియోగ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్‌కు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 1013 మాత్రమేనని డీఎం వాణి స్పష్టం చేశారు. ఈ ధరకు అదనంగా డెలివరీ ఛార్జీలు లేదా ఇతర పేర్లతో ఎలాంటి అదనపు మొత్తాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సంబంధిత అంశంపై సమగ్ర విచారణ నిర్వహిస్తామని పేర్కొన్నారు. విచారణలో అక్రమ వసూళ్లు జరిగినట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని డీఎం వాణి వెల్లడించారు.

# చిట్కుల్‌లో భక్తిశ్రద్ధల మధ్య దుర్గమ్మ జాతర ప్రారంభం

- ఆధ్యాత్మిక శోభతో ప్రారంభమైన బోనాల మహోత్సవాలు
- అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభమైన ఆషాఢ బోనాలు
- భక్తులతో కళకళలాడిన చిట్కుల్ గ్రామం
- భక్తిపారవశ్యంలో చిట్కుల్ దుర్గమ్మ జాతర
- నాలుగు రోజుల పాటు వైభవంగా దుర్గమ్మ జాతర ఉత్సవాలు
- అమ్మవారి కృప అందరిపై ఉండాలి: నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 04:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే దుర్గమ్మ జాతర, ఆషాఢ బోనాల మహోత్సవాలు మంగళవారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామమంతా పసుపు, కుంకుమలు, మామిడి తోరణాలతో శోభాయమానంగా మారగా, భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ మహోత్సవాల ఏర్పాట్లను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో విస్తృతంగా చేపట్టారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు కట్టమైసమ్మ జాతరతో వేడుకలు ప్రారంభమయ్యాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని కట్టమైసమ్మ తల్లికి అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. రెండో రోజైన బుధవారం దుర్గమ్మ జాతర సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మూడో రోజు గురువారం పోచమ్మ జాతర జరగనుండగా, భక్తులు నైవేద్యాలు సమర్పించి కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రార్థించనున్నారు. నాలుగో రోజు శుక్రవారం దుర్గమ్మ బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. గ్రామ మహిళలు బోనాలను శిరస్సుపై ధరించి, తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనం సమర్పించనున్నారు. ఈ మహోత్సవాలకు పటాన్‌చెరు నియోజకవర్గంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

